ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 21.01.2026 సమయం. 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదం పట్ల zero tolerance వైఖరి అవలంబించాలని విదేశాంగ మంత్రి డాక్టర్ జి శంకర్ అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు.

2. కృత్రిమ మేధస్సు నియంత్రణ కేవలం సాధారణ చట్టాలతో కాక , సాంకేతిక న్యాయ అంశాలను కాలబోసి జరపాలని సమాచార సాంకేతిక పరిజనాన మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.

3. 2026 నూతన విద్యుత్ విధానం ముసాయిదాను ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసింది.

4. భారత న్యూజీలాండ్ జట్ల మధ్య మొదటి టీ 20 మ్యాచ్ ఈ రోజు నాగ్ పూర్ లో జరుగుతుంది.

JAI SHANKER

ప్రపంచ వ్యవస్థ విస్తృతంగా పరివర్తన లోనవుతున్న నేపథ్యంలో ఉగ్రవాదంపై (జీరో టాలరెన్స్) విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ ప్రపంచ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ రోజు న్యూఢిల్లీలో స్పెయిన్ విదేశాంగ మంత్రి హోసే మాన్యువల్ అల్బారెస్ బువెనోతో జరిగిన చర్చల ప్రారంభ వ్యాఖ్యల్లో డా. జైశంకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. అనంతరం , స్పెయిన్ మంత్రి రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని మర్యాదపూర్వకంగా 'భారత–స్పెయిన్ ద్వైపాక్షిక సాంస్కృతిక , పర్యాటక కృత్రిమ మేధస్సు సంవత్సరం ' ప్రారంభం కావడం పట్ల రాష్ట్రపతి స్పెయిన్ మంత్రికి శుభాకాంక్షలు తెలియచేశారు.

NSD

SIDBI

చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ)కి ఐదు వేల కోట్ల రూపాయల ఈక్విటీ మద్దతును కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు ఉదయం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ చర్య ద్వారా సుమారు 25 లక్షల 74 వేల కొత్త సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ( MSME) లబ్ధిదారులు ప్రయోజనం

పొందనున్నారని అంచనా. అలాగే అటల్ పెన్షన్ యోజనను 2030–31 వరకు కొనసాగించడానికి, ప్రచార అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధుల మద్దతును పొడిగించడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

NSD

**అనుప్రియా – వైద్య విద్య:**

వైద్య విద్యలో కృత్రిమ మేధస్సుపై ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ ఈ రోజు ప్రారంభించారు. సుమారు 50 వేల మంది వైద్యులకు AI గురించిన ప్రాథమిక అవగాహనతో పాటు, క్లినికల్ ప్రాక్టీస్, రోగ నిర్ధారణ, వైద్య నిర్ణయాలు, పరిశోధన వైద్య విద్యలో దాని వినియోగాలపై శిక్షణ అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. వైద్య నిపుణుల డిజిటల్ నైపుణ్యాలను మెరుగుపరచడం, ఆరోగ్య సేవల విద్యా ప్రక్రియల్లో AI ఆధారిత పరికరాలను సమర్థవంతంగా అనుసంధానించడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి లభిస్తున్న స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే 42 వేల మందికి పైగా వైద్యులు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సకాలంలో ప్రారంభించిన , భవిష్య దృష్టితో కూడిన ప్రయత్నంగా ఆమె అభివర్ణించారు. అంటువ్యాధులు కానీ

వ్యాధుల భారంతో పాటు క్షయవ్యాధి వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న దేశంలో , ఇటువంటి కార్యక్రమాలు చికిత్స వైద్యం నుంచి నివారణాత్మక వైద్య విధానాల వైపు మార్పుకు దోహదపడతాయని ఆమె అన్నారు.

NSD

SUKHVINDHAR SING

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ఈ రోజు శిమ్లాలో హెలికాప్టర్ సేవలను ప్రారంభించారు. దీని ద్వారా రాష్ట్రంలోని వాయు కనెక్టివిటీకి గణనీయమైన ఊతం లభించనుంది. ఈ సేవల ప్రారంభంతో శిమ్లాలోని సంజౌలి హెలిప్యాడ్ నుంచి కుల్లు జిల్లాలోని భుంటార్ విమానాశ్రయం , కిన్నౌర్ జిల్లాలోని రెకాంగ్ పియోకు ప్రతిరోజూ హెలికాప్టర్ సేవలు నడుస్తాయి. అదనంగా , చండీగఢ్ సంజౌలి హెలిప్యాడ్ మధ్య వారానికి మూడు రోజులు హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చడంతో పాటు సాహస మతపరమైన పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

NSD

ASHWINI VAISHNAVI

కృత్రిమ మేధస్సు ( AI) నియంత్రణ కేవలం స్వతంత్ర , సాధారణ చట్టాలకే పరిమితం కాకుండా సాంకేతిక –న్యాయపరమైన విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. స్విట్జర్లాండ్‌లోని డావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా జరిగిన ఓ సదస్సులో ఆయన మాట్లాడుతూ భారత్‌ను రెండో స్థాయి AI శక్తిగా పేర్కొన్న అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ( IMF) అధిపతి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. స్టాన్‌ఫోర్డ్ ర్యాంకింగ్‌స్‌ను ఉదహరిస్తూ , AI సిద్ధతలో భారత్ ప్రపంచవ్యాప్తంగా మూడో స్థానంలో ఉందని తెలిపారు. విస్తృతంగా కృత్రిమ మేధస్సు ఉపయోగాన్ని పెంచుతూ ఉత్పాదకత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైష్ణవ్ చెప్పారు.

NSD

CENTRAL VIDYUTH

వికసిత భారత్ @2047 లక్ష్యాన్ని సాధించే దిశగా విద్యుత్ రంగాన్ని పరివర్తనం చేయడానికి ఉద్దేశించిన జాతీయ విద్యుత్ విధానం 2026 ముసాయిదాను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ రోజు విడుదల చేసింది. 2030 నాటికి తలసరి విద్యుత్ వినియోగాన్ని 2,000 కిలోవాట్ గంటలకు , 2047 నాటికి 4,000 కిలోవాట్ గంటలకు మించి పెంచడం ఈ విధానం లక్ష్యమని మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024–25లో తలసరి విద్యుత్ వినియోగం 1,460 కిలోవాట్ గంటలకు చేరిందని పేర్కొంది. ఈ విధానం 2030 నాటికి కాలుష్య తీవ్రతను 45 శాతం తగ్గించడం వంటి వాతావరణంలో మార్పులకు సంబంధించిన లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించినట్లు తెలిపింది. అందుబాటు ధరకు విశ్వసనీయమైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే విధంగా భవిష్య అవసరాలకు సిద్ధంగా ఉన్న, ఆర్థికంగా సాధ్యమైన పర్యావరణానికి అనుకూలమైన విద్యుత్ రంగానికి ఇది సమగ్ర మార్గదర్శకమని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 2005లో అమల్లోకి వచ్చిన ప్రస్తుత జాతీయ విద్యుత్ విధానం స్థానంలో ఈ విధానాన్ని అమలు చేస్తారు.

NSD

CRICKET:

భారత న్యూజీ లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ ఈ రోజు నాగ్‌పూర్‌లో జరుగుతోంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమయ్యింది.

NSD

**<><><>**

External Affairs Minister Dr. S. Jaishankar has called upon the global community to adopt a zero-tolerance approach towards terrorism as the world order is undergoing a profound transformation. Dr. Jaishankar stated this in his opening remarks during talks with his Spanish counterpart, José Manuel Albares Bueno, in New Delhi today. Later in the day, the visiting dignitory called on President Droupadi Murmu at Rashtrapati Bhavan. In a social media post, the President expressed happiness at the launch of the 'India-Spain Dual Year of Culture, Tourism and Artificial Intelligence.

The Union Cabinet has approved an equity support of five thousand crore rupees to the Small Industries Development Bank of India. The decision was taken at a meeting chaired by Prime Minister Narendra Modi this morning. This move is expected to benefit approximately 25 lakh 74 thousand new MSME beneficiaries. The Cabinet has also given the nod to the continuation of the Atal Pension Yojana till 2030-31 along with extension of funding support for promotional and developmental activities.

**<><><>**

Union Electronics and Information Technology Minister Ashwini Vaishnaw has said that AI regulation must follow a techno-legal approach, not just standalone laws. Mr Vaishnaw made this remark while speaking at a session on the sidelines of the World Economic Forum in Davos. He also firmly rejected the International Monetary Fund Chief’s remark calling India a second-tier AI power. Citing Stanford rankings, he said India stands third globally in AI preparedness. Meanwhile, Mr Vaishnaw met IBM CEO Arvind Krishna and Meta Chief Global Affairs Officer Joel Kaplan in Davos. In a social media post, the Minister said, an investment worth 70 billion US dollars is confirmed in AI infrastructure.

**<><><>**

The Ministry of Power today released a new Draft National Electricity Policy 2026, which aims to transform the power sector for meeting the vision of Viksit Bharat @2047. The Power Ministry said, the policy targets per capita electricity consumption of two thousand kilowatt hour by 2030 and over four thousand kilowatt hour by 2047. The per capita electricity consumption reached one thousand 460 kilowatt hour in 2024-25. It also aligns with India’s climate commitments, including reduction of emissions intensity by 45 percent by 2030. The Ministry said, the Draft NEP 2026 provides a comprehensive blueprint for a future-ready, financially viable and environmentally sustainable power sector to provide reliable and quality power at affordable price. The policy, once finalised, will replace the existing National Electricity Policy which was notified in 2005.

**ANUPRIYA - MEDICAL EDUCATION**: Minister of State for

Health and Family Welfare, Anupriya Patel today launched an online training programme on Artificial Intelligence in Medical Education. Health Ministry sad in a statement that the programme has been designed to provide approximately 50 thosuand doctors with a foundational understanding of Artificial Intelligence and its practical applications in clinical practice, diagnostics, clinical decision-making, research and medical education. The initiative aims to enhance digital competencies among medical professionals and enable them to effectively integrate AI-based tools into healthcare delivery and academic practice. Addressing the gathering, the Minister of State expressed satisfaction at the enthusiastic response to the initiative and noted that more than 42 thousand doctors have already registered for the programme. She described the initiative as both timely and forward-looking. Ms Patel stated that in a country grappling with a significant burden of non-communicable diseases and the continuing challenge of tuberculosis, such programmes can support a shift from reactive to more proactive and preventive approaches to healthcare delivery.

Himachal Pradesh Chief Minister Sukhvinder Singh Sukhu today inaugurated helicopter services in Shimla, marking a major boost to air connectivity in the hill state. With the launch, daily helicopter services will operate from the Sanjauli Helipad in

Shimla to Bhuntar Airport in Kullu district and to Reckong Peo in Kinnaur district. Additionally, helicopter services between Chandigarh and the Sanjauli Helipad will run three days a week. The Chief Minister said the initiative will greatly benefit general public and promote adventure and religious tourism in the state.

In Men's Cricket, India will take on New Zealand in the first T20 of five-match series in Nagpur today. The match will start at 7 PM.